మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

www.tmedia.net.in

సంపుటి : 8
సంచిక : 32
పేజీలు : 3

మంగళవారం 19 ఆగస్టు, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## జూరాల ప్రాజెక్టుకు పోటెత్తుతున్న వరద

**టీ మీడియా,ఆగస్టు 18, ఆత్మకూరు:**

వనపర్తి జిల్లా అమరచింత మండలం జూరాల ప్రాజెక్ట్ పెరుగుతున్న భారీ వరద వస్తున్నట్టు ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోని 30 గేట్లు ఎత్తి దిగువకు 2 లక్షల 38 వేల752 క్యూసెక్కుల నీరు విడుదల విడుదల చేస్తున్నట్టు తెలిపారు. 30 గేట్లు ద్వారా ఓపెన్ చేసి దిగువకు శ్రీశైలము వైపు విడుదల చేసిన అధికారులు, కర్ణాటక నుండి ఇన్ ఫ్లో 1,95,000 క్యూసెక్కులుఔట్ ఫ్లో 2,38,752 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 318.516 మీటర్లు, ప్రాజెక్టు ప్రస్తుత నీటి సామర్థ్యం 317,550మీటర్లు,ఎగువ జూరాల జల విద్యుత్ కేంద్రాలలో 5 యూనిట్లలో ఉత్పత్తి అవుతుంది, దిగువ జూరాల జల ఉత్పత్తి 6 జరుగుతున్నాయి.


# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు



- గత ప్రభుత్వ చట్టమే అడ్డంకి
- సీఎం రేవంత్ రెడ్డి
- సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన

**టీ మీడియా ,ఆగస్టు 18,హైదరాబాద్ బ్యూరో :**

బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో సర్దార్ సర్వాయి ? పాపన్నగౌడ్ నిరూపించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగిన పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ట్యాంక్?బండ్? సమీపంలో సీఎం ఆయన విగ్రహానికి శంకుస్థాపన చేశారు. పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని అభిలాషించారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజులకు ఇచ్చాయని, గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని కొంతమంది చూశారని ఆక్షేపించారు.పాపన్న గౌడ్? చరిత్ర, స్ఫూర్తి, కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్న సీఎం రేవంత్? రెడ్డి, భవిష్యత్తు తరాలు గర్వించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని ఆయన నిరూపించారని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో బహుజనులు ఆర్థికంగా ఎదగాలనేది రాహుల్ గాంధీ విధానమని, ఆయన పాలసీని అమలు చేయడమే తన బాధ్యత అని అన్నారు. రాహుల్‌గాంధీ సూచనను నూరు శాతం అమలు చేస్తామని, ఆ క్రమంలో సమస్యలు వస్తే పోరాటంలో ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.



### అసెంబ్లీ సాక్షిగా సవాల్ విసిరాం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమే అని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన సర్వే చేశామన్న సీఎం, కులగణన సర్వేలో తప్పులుంటే చూపాలని రాజకీయ పార్టీలకు సవాల్ విసిరినట్లు తెలిపారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు అసెంబ్లీ సాక్షిగా సవాల్ విసిరామని, తప్పులు చూపితే క్షమాపణ చెబుతామని చెప్పినట్లు వెల్లడించారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన సర్వే చేశాం. కులగణన సర్వేలో తప్పులుంటే చూపాలని రాజకీయ పార్టీలకు సవాల్ విసిరాం. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరాం.

### తప్పులు చూపితే క్షమాపణ చెబుతామని చెప్పాం" -సీఎం రేవంత్ రెడ్డి

రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను తప్పుపట్టవద్దన్న రేవంత్, కులగణను తప్పుపడితే వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదన్నారు. ప్రతి 150 ఇళ్లకు ఎన్యుమరేటర్లను పెట్టి బ్లాక్‌గా విభజించామని, 95 వేల బ్లాకుల్లో ఇంటింటి సర్వేను 60 రోజుల్లో చేసినట్లు తెలిపారు. క్షుణ్నంగా, లోతుగా దేశంలో ఏ ప్రభుత్వం కులగణన సమాచారం సేకరించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 56.33 శాతం బలహీనవర్గాలు ఉన్నాయని, బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఐదు నెలలుగా పెండింగ్ పెట్టిందని విమర్శించారు.

### మనకు అడ్డంకిగా మారింది

బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ కలిపితే రిజర్వేషన్లు 70 శాతం వరకు చేరుతాయని, తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా గత బీఆర్?ఎస్? ప్రభుత్వం చట్టం చేసిందని రేవంత్? రెడ్డి ఆక్షేపించారు. గత ప్రభుత్వం చేసిన చట్టం మనకు అడ్డంకిగా మారిందని, బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వేదికగా నిరసనలు తెలిపినట్లు గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని, సమస్యలు పరిష్కరించే శక్తి ఉన్నా మోదీ, కిషన్‌రెడ్డిలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలిపారని తొండి వాదన చేస్తున్నారన్న ఆయన, మత ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదని రాజ్యాంగంలోనే ప్రొవిజన్ ఉందని అన్నారు.

### బలహీన వర్గాలకు అన్యాయం

బీసీ రిజర్వేషన్లలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలని, అబద్ధాలతో బదుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని సీఎం రేవంత్? రెడ్డి మండిపడ్డారు. గుజరాత్‌లో ముస్లింలకు బీసీ రిజర్వేషన్లను మోదీ తొలగించగలరా? ముస్లిం, వెనుకబడిన వర్గాలకు రాష్ట్రంలోనూ బీసీ రిజర్వేషన్లే ఉన్నాయని, ముస్లిం ముసుగుతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీపై కోపం ఉంటే వారి మీద ప్రదర్శించాలని, ఆయనపై ఇప్పటికే చాలా కేసులు పెట్టారని అవసరమైతే మరో 4 పెట్టండని అన్నారు. రాహుల్ నమ్మిన సిద్ధాంతాన్ని దెబ్బతీయవద్దని కేంద్రాన్ని కోరుతున్నట్లు ప్రసంగాన్ని ముగించారు.

# మా ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు

## బీజేపీ ప్రతినిధిలా వ్యవహరించారు

### ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై విపక్షాలు ఫైర్



**టీ మీడియా, ఆగస్టు 18 ,ఢిల్లీ బ్యూరో:**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్? కుమార్? బీజేపీ ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని విపక్ష పార్టీలు తీవ్ర ఆరోపణలు చేశాయి. బిహార్?లో చేపట్టిన ' ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్?ఐఆర్?)పై, ఓటర్ల జాబితా అక్రమాలపై తాము సంధించిన ప్రశ్నలకు ఆయన సరైన సమాధానాలు ఇవ్వడంలో విఫలమయ్యారని విమర్శించాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలు విలేకరులతో ఒక సంయుక్త సమావేశం నిర్వహించాయి. అందులో కాంగ్రెస్, టీఎంసీ, ఎస్?పీ, డీఎంకే, ఆర్?జేడీ మొదలైన 8 ప్రముఖ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. వీరంతా సీఈసీ జ్ఞానేశ్ కుమార్?పై విరుచుకుపడ్డారు. సీఈసీ తాము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా, తిరిగి తమపైనే మాటలతో దాడి చేశారని ఆరోపించారు.ఎన్నికలు కేవలం 3 నెలల దూరంలో ఉన్నప్పుడు ఈసీ బిహార్?లో ఎస్?ఐఆర్ చేపట్టింది. రాజకీయ పార్టీలతో చర్చించకుండా, హడావిడిగా ఎస్?ఐఆర్? ఎందుకు చేశారో సీఈసీ చెబితే బాగుండేది. కానీ వారు దానికి సమాధానం చెప్పకుండా ఎస్?ఐఆర్? ప్రకటించడానికి ఎందుకో తొందరపడుతున్నారు?' అని గౌరవ్ గొగోయ్? విమర్శలు గుప్పించారు.ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడడం ఈసీ విధి. కానీ ప్రతిపక్షాల ఆరోపణలపై కనీసం విచారణ చేయడానికి కూడా సీఈసీ అనుమతించడం లేదు. ప్రస్తుతం ఎలక్షన్ కమిషన్ కొంత మంది అధికారుల చేతుల్లో ఉంది. వారు (బీజేపీ) వైపు మొగ్గు చూపుతున్నారు. అందుకే వారు ఓట్ల చోరీ ఆరోపణలపై విచారణకు వ్యతిరేకంగా ఉన్నారు' అని గొగోయ్ ఆరోపించారు.

### అఫిడవిట్ దాఖలు చేసినా నో యూజ్

"లోక్?సభలో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీని అఫిడవిట్ దాఖలు చేయాలని ఈసీ అడిగింది. అయితే 2022లో దాదాపు 1.18లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఫిర్యాదు చేస్తూ ఎస్?పీ పార్టీ ఒక అఫిడవిట్? సమర్పించింది. కానీ దానిపై తొలగించారని ఫిర్యాదు చేస్తూ ఎస్?పీ పార్టీ ఒక అఫిడవిట్? సమర్పించింది. కానీ దానిపై ఈసీ ఎలాంటి చర్య తీసుకోలేదు" అని సమాజ్?వాదీ పార్టీ నాయకుడు రాంగోపాల్? యాదవ్? అన్నారు.

### లోక్‌సభను రద్దు చేయాలి

గత సార్వత్రిక ఎన్నికల్లో వాడిన ఓటర్ల జాబితా సరైనది కాకపోతే, ప్రస్తుత లోక్?సభను

మిగతా 3లో..

## భారీ లాభాలతో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు

**టి మీడియా, ఆగస్టు 18,ఢిల్లీ:**

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 1092 పాయింట్ల లాభంతో 81,689 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 320 పాయింట్ల లాభంతో 24,951 వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్ 30 ప్యాక్?లో ఒకటి రెండు తప్ప మిగతా షేర్లన్నీ లాభాల్లోనే కొనసాగుతున్నాయి. మారుతి, బజాజ్ ఫైనాన్స్ అత్యధిక ప్రాఫిట్స్?తో ట్రేడ్ అవుతున్నాయి. హీరో మోటార్‌కార్ప్, బజాజ్ ఆటో, ఎంఅండ్ఎం షేర్లు కూడా లాభాల్లోనే ఉన్నాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, లార్సెన్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఓఎన్‌జీసీ, టీసీఎస్ స్టాక్స్ నష్టాల్లో కదలాడుతున్నాయి.



**దూకుడుకు కారణమేంటి?**

దీపావళి పండుగ కల్లా జీఎస్టీ భారాన్ని బాగా తగ్గిస్తామంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా చేసిన

మిగతా 3లో..

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

- లక్ష మందితో ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవం
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహ ప్రవేశం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**టి మీడియా,ఆగస్ట్ 18,చుండ్రుగొండ :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు , అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యాగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ఈరోజు అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈమహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు.20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని

మిగతా 3లో..

# దంచికొడుతున్న వర్షాలు

- జలదిగ్బంధంలో రహదారులు
- నిత్యావసరాల కోసం ప్రజలు ఇక్కట్లు



**టి మీడియా, ఆగస్టు 18, అమరావతి బ్యూరో :**

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా వానలు కురుస్తున్నాయి. వర్షాలకు రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. బయటకు రావాలంటే ఇబ్బందిగా మారటంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. మునేరు ఉగ్రరూపం దాల్చటంతో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. కుందూనది ఉద్ధృతితో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఎన్టీఆర్? జిల్లా జగ్గయ్యపేటలోని మున్నేరు ఉగ్రరూపం దాల్చింది. లింగాల వంతెనపై నిలిపివేసిన వాహనాల రాకపోకలను అధికారులు పునరుద్ధరించారు. పోలంపల్లి డ్యామ్ వద్ద నీటిమట్టం పదిన్నర అడుగులకు చేరింది. పోలంపల్లి డ్యామ్ నుంది దిగువ కృష్ణా నదికి 25 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. వరదముప్పు ఉండటంతో కలెక్టర్ లక్ష్మీశ ముందస్తు చర్యలు చేపట్టారు. లింగాల వంతెన వద్ద మున్నేరు వరద ఉద్ధృతిని పరిశీలించారు. తెలంగాణలో కురుస్తున్న వర్షాల వల్ల మున్నేరుకు భారీగా వరద చేరుతోందని తెలిపారు. కృష్ణా, మున్నేరు, కట్టలేరు పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.విశాఖను వర్షం ముంచెత్తుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. విశాఖలో 5, గాజువాక పెద్ద గంట్యాడలో 6 సెంటీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు చెబుతున్నారు. గాజువాక, డెయిరీఫామ్ కాలనీ, రిక్షా కాలనీ, రామచంద్ర కాలనీలో 3 అడుగులు నీరు చేరింది. జ్ఞానాపురం, చిలకపేట, వన్ టౌన్ ఏరియాలో రోడ్లపై నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. నగరంలోని రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. హనుమంతవాక , తాడిచెట్లపాలెంలో వర్ష బీభత్సం కొనసాగుతోంది. విశాఖ కలెక్టర్ కార్యాలయంతో పాటు జీవీఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో పిడుగుపాటుకు 38 మూగ జీవాలు మరణించాయి. దుడ్డుపాలెంలోని ముగ్గురు వ్యక్తులకు చెందిన గొర్రెలు, మేకలు పిడుగు పడి మృతి చెందాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడంతో వాటిని రక్షించలేకపోయామని బాధితులు విలపిస్తున్నారు. ఒకేసారి అన్ని మూగ జీవాలు మరణించడంతో వాటి యజమాణులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని 4 మండలాల్లో కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. శనివారం నుంచి ఎడతెరపి లేకుండా వానలు కురుస్తూనే ఉన్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొన్నిచోట్ల కాలనీలు నీట మునగడంతో ప్రజలు బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. బయటకు వెళ్లి నిత్యావసరాలు కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. వివిధ దేవాలయల ప్రాంగణాల్లో నీరు కారణంతో భక్తులు అవస్థలు పడ్డారు.కడప జిల్లా నెమళ్లదిన్నె వద్ద కుందూనది ఉదృతంగా ప్రవహిస్తోంది. వంతెనపై అడుగుమేర నీటి ప్రవాహం ఉండడంతో రాకపోకలను నిలివేశారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు నదిలోకి భారీగా వరద వస్తోంది. నీటి ప్రవాహానికి వంతెన కోతకు గురై పెద్ద గుంత ఏర్పడింది. అప్రమత్తమైన పోలీసు, రెవెన్యూ అధికారులు రాకపోకలు జరగకుండా ఇరువైపులా మట్టి కుప్పలు అడ్డుగా వేశారు. నీటి ప్రవాహం కారణంగా బలపనగూడురు, కొట్టాలపల్లి, ఉప్పలూరు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

# వీడని వానలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

**టి మీడియా,ఆగస్ట్ 18,హైదరాబాద్ బ్యూరో :**

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా కురిసిన వర్షాలు ఉమ్మడి మెదక్ జిల్లాను అతలాకుతలం చేశాయి. సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారంలో అత్యధికంగా 23.5 సెంటిమీటర్ల వర్షం కురిసింది. కుండపోత వర్షానికి గౌరారంలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్గల్, ములుగు, గజ్వేల్ ప్రాంతాల్లో చెరువు కుంటలు పొంగి పొరడడంతో వర్షం నీరు రహదారులపై చేరి రాకపోకలకు కొంతసేపు ఇబ్బంది ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లోని పంటపొలాలు పూర్తిగా నీటమునిగాయి. వాగుల ఉద్ధృతికి పలుచోట్ల రహదారులు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి.

### నీట మునిగిన 200 ఎకరాల పంట

దుబ్బాక మండలంలోని కూడవెల్లి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గజ్వేల్ శివారులోని హల్దీ వాగు ఉప్పొంగుతోంది. శివ్వంపేట మండలం పాంబండ వద్ద నిర్మించిన రహదారి కొట్టుకుపోయింది. హల్దీ ప్రాజెక్టు ఉద్ధృతితో కొప్పులపల్లి-హకీంపేట మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నర్సాపూర్ మండలం కాజీపేట గ్రామంలోని మోతుకులకుంటకు భారీగా వరద చేరగా అధికారులు గండికొట్టి నీటిని దిగువకి విడుదల చేస్తున్నారు. శివ్వంపేట, నరసాపురం మండలంలో చెరువులు, కుంటలు అలుగులు పోస్తున్నాయి. అల్లాదుర్గంలో బట్టికుంట చెరువు కట్ట తెగడంతో దాదాపు 200 ఎకరాల్లో పంటనీట మునిగింది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్‌పల్లిలో కట్టు కాల్వ తెగిగ్రామం నుంచి వర్షపునీరు ప్రవహించింది.



తూప్రాన్‌లో పలు కాలనీలు జలమయం అయ్యాయి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వాసర్ వాగులో వరద ఉధృతికి కారు కొట్టుకు పోయింది. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు.

### బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మేడ్చల్ నుంచి గౌడవెల్లి రోడ్డుపై వాగు ఉద్ధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి వద్ద వాగు ఉదృతంగా ప్రవహిస్తోంది. ప్రజలు ఎవరూ అటు వైపు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. లక్ష్మాపూర్ అలుగు పారి ఉదృతంగా ప్రవహిస్తోంది. పోలీసులు వాగుల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు. నారాయణపేట జిల్లాలో కురుస్తున్న వర్షాలకి, వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. కొండారెడ్డిపల్లి చెరువు మత్తడి పోస్తోంది. జిల్లా కేంద్రంలోని వాగు ఉద్ధృతికి ఊట్కూరు మండలంలోని అమీన్ పూర్, పగిడిమారి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు మంగపేటలోని రోడ్లు, పలు కాలనీలు

మిగతా 3లో..

# విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

- **పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**టీ మీడియా,ఆగస్టు 18,రామగుండం ప్రతినిధి :**

విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి నిబంధనలకు లోబడి నడుచుకోవాలి,పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.ఈ నెల 27న బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని,ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు,కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం,ప్రదేశం,ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు,అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు,ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పట్టణాలలో,గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు.ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు.ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సీపీ తెలిపారు.

# ఆపదలో చేయూత సీఎం సహాయనిధి

- **కొలన్ హన్మంత్ రెడ్డి**



**టీ మీడియా, ఆగస్టు 18, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ వాసులు ఎన్ . సంజీవ్ కుమార్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఎమ్ ఎన్ జె ఇంస్టిట్యూషన్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 5,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 5,00,000/- మంజూరి పత్రాలను ఎన్ . సంజీవ్ కుమార్ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రజాక్, సమీర్ ఖాన్, అమీర్, షఫీ, శంకర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బాధలు తీర్చండి



**టీ మీడియా ,ఆగస్టు 18 ,మదనాపురం:**

వనపర్తి జిల్లా మదనాపురం సమీపంలో గల బ్రిడ్జి అసంపూర్తిగా ఉన్నది. వనపర్తి జిల్లా కేంద్రం నుండి కొత్తకోట ఆత్మకూరు మరికల్ మంత్రాలయం రాయచూర్ పోయే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గత పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు బ్రిడ్జి ఎప్పుడు మునిగి పోతుందో ఇప్పుడు తేలుతుందో తెలియక ప్రయాణికులు బాటసారిలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు .కానాయపల్లి లిఫ్ట్ శంకర్ సముద్రం లిఫ్టు గేట్లు తెరిచినందుకు ఈ నీరు సరళ సాగర్ లోకి రావడంతో సైఫన్ సిస్టం ద్వారా నీరు ఆత్మకూరు పద్మాపురం మధ్యలో గల బ్రిడ్జిపై నీరు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు ఆగిపోతుందో తెలియక ప్రజలు నానా అవస పడుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం కూడా ఇవి ఇదేవిధంగా వచ్చిన వరదల్లో ముగ్గురు కొట్టుకొని చనిపోయారు. దీంతో అప్పటి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఒప్పించి 9.25 కోట్ల రూపాయలతో నిర్మాణం ప్రారంభం చేశారు. 18 పిల్లర్లతో బ్రిడ్జి 80% పనులు జరిగాయి. ప్రస్తుత ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కొంత రైతు పొలం పోతుందని రాజకీయం చేసి బ్రిడ్జి పనులు ఆపివేయించారని టిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు తానే అధికారంలో ఉన్నాడని ఇంకా 3 కోట్లు అయితే అప్రోచ్ రోడ్డు వేస్తే ప్రజలకు ప్రయాణికులకు రైతులకుఏ ఇబ్బంది ఉండదని, 20 నెలలు అయినా ఈ విషయం ఎందుకు పట్టించుకోవడంలేదని టిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. ఎమ్మెల్యే బ్రిడ్జి విషయంలో త్వరగా స్పందించి ప్రజలకు ప్రయాణికులకు వాహనదారులకు అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.

# యూరియా కొరకు లైన్‌లో చెప్పులు

**టీ మీడియా ,ఆగస్టు 18, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు అమరచింత మండలాలలో యూరియా కొరత రైతులను తీవ్రంగా ఆందోళన పరుస్తుంది. ప్రతి రైతుకు ఎకరాకు యూరియా మూడు బ్యాగులైన ఇవ్వాలని, యూరియా కొరకు రైతులు గంటల తరబడి వానలో తడుస్తూ లైన్లో నిలబడలేక లేక చెప్పులు లైన్లో పెడుతున్నారు. చెప్పులు లైన్లో పెట్టే విషయంలో కూడా రైతుల మధ్య వాగ్ వివాదాలు నడుస్తున్నాయి. యూరియా కొరత ఎప్పుడు తీరుతుందో అని రైతులు ఎదురుచూస్తున్నారు. ఎరువులు సమయానికి అందకపోవడం వల్ల పంటల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. రైతు గౌరవం కాపాడలేక పోతున్న ప్రభుత్వాల పనితీరుపై విమర్శలు వెళ్ళు వెత్తున్నాయి.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జయంతి

**టీ మీడియా, ఆగస్టు 18, ఆత్మకూరు :**



మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జయంతిని సోమవారం ఆత్మకూరు లో ఆయన అభిమానులు, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం ముందు దయాకర్‌రెడ్డి చిత్రపటానికి వీరభిమానలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు బ్రేడ్ లు పంచారు. ఈ కార్యక్రమానికి దయాకర్ రెడ్డి కోడలు స్నేహ రెడ్డి, జగదభి రామ్ రెడ్డి, దయాకర్‌రెడ్డి అభిమానులు బాలకృష్ణారెడ్డి ఎస్.టి.డి శ్రీనివాస్ , కట్టెల మండి రాములు, రామ లక్ష్మారెడ్డి గాలి పంపు శీను , తిరుపతయ్య గౌడ్ గట్టు రవి, కొత్తూరు వెంకటేష్ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**టీ,మీడియా,18, ఎండపల్లి ,**



మండల కేంద్రంలోని కళ్ళు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బహుజన రాజ్యవ్యవస్థాపకుడు పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, బహుజనులకు రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనికొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తోడేటిరాజయ్య,ఉపాధ్యక్షుడు,బొంగాని సత్తయ్య,అనిల్,మహేష్, రవి,కుమార్,సంఘం సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

# అర్బన్ మండలంలో విషాదం



**టి మీడియా ఆగస్టు 18 ,వేములవాడ:**

వేములవాడ అర్బన్ మండలం సంకె పెల్లి గ్రామానికి చెందిన పాత్రికేయులు నర్సింగోజు కిషన్ సతీమణి నర్సింగోజు లక్ష్మీ అనారోగ్యంతో మరణించగా, వారి భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, గుడిసె సదానందం, బండారి శ్రీనివాస్, మల్లేశం, నాగరాజు, మహేష్, బీ ఆర్ ఎస్ నాయకులు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

- **పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్**



**టీ మీడియా ,ఆగస్టు 18,వేములవాడ :**

వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సంఘ స్వామి యాదవ్, సాగర వెంకటస్వామి, చిలుక రమేష్, తిరుమల గౌడ్, కనికారపు రాకేష్, ఖమ్మం గణేష్, పుల్కం రాజు, తోట లహరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది వద్ద నీటి ఉధృతి

- **భద్రత ఏర్పాట్లు చేసిన పోలీసులు**

**టీ మీడియా, ఆగస్టు 18:వెల్గటూర్:**



భారీ వర్షాల నేపథ్యంలో గోదావరిలో నీటి ఉధృతి పెరిగింది. కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి ఆలయ దర్శనానికి వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ధర్మపురి,సిఐ రాంనరసింహారెడ్డి భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎస్సారెస్పీ గేట్లు ఎత్తడం వలన గోదావరి నీటి ఉధృతి పెరిగే అవకాశం ఉందని, దర్శనానికి వచ్చే భక్తులు లోతయినా గట్టాలకు వెళ్ళవద్దని నీటి ప్రవాహం ఎక్కువఅయినాకారణంగా ఏ సమయంలో నీటి పెరుగుదలఉంటుందో తెలియదని భక్తులు తగు సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైఉమాసాగర్, ఈఓకాంతరెడ్డి, ఆలయకమిచైర్మన్, పూదరిరమేష్, డైరెక్టర్, గుమ్ములవెంకటేష్, పోలీస్, సిబ్బంది, గజఈతకార్మికులు, పాల్గొన్నారు.

# ఐటీఐ (ఏటీసీని) మంజూరు

- **ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం**

**టీ మీడియా ,ఆగస్టు 18 ,దేవరకద్ర:**




రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, ప్రపంచస్థాయి టెక్నాలజీతో ప్రారంభమవుతున్న ఏటీసీని దేవరకద్ర నియోజకవర్గానికి మంజూరు, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీకి అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలకు ఏఐ టెక్నాలజీ జోడించి అధునాతన సాంకేతికతతో ఏటీసీ ( అడ్వాన్స్?డ్? టెక్నాలజీ సెంటర్?)లుగా అప్?గ్రేడ్? చేసింది. ఈ సందర్భంగా నేడు దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం పల్లమరి వద్ద 45 కోట్ల రూపాయలతో ఏటీసీని మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) రాష్ట్ర అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తేనున్నాయని అన్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు టెక్నాలజీ పూర్తిగా మారిపోయిందని, అన్ని రంగాల్లోనూ మార్పులు వచ్చాయని, ఇప్పుడున్న పారిశ్రామిక అవసరాలకు తగ్గ పరిజ్ఞానాలను, ఏఐ టెక్నాలజీని యువతకు నేర్పితేనే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలను ఏటీసీ లుగా అప్గ్రేడ్ చేసిందని వెల్లడించారు.

# నాకేం చెప్పొద్దు , భూమిని వదిలేయండి

- **125 ఎకరాలపై ప్రజాప్రతినిధి కన్ను**

**టి మీడియా, ఆగస్టు 18,శ్రీకాళహస్తి :**



రక్షిత అటవీ భూమిలో రెవెన్యూ అధికారులు 20 సంవత్సరాల కిందట డీకేటీ పట్టాలు, పాస్‌పుస్తకాలు ఇచ్చేశారు. దీనిపై రెవెన్యూ, సర్వే, అటవీశాఖల అధికారులతో సంయుక్త సర్వే చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఇది రక్షిత అడవేనని నివేదికలో నిరూపితమైంది. దాంతో డీకేటీ పట్టాలు రద్దు చేసి భూమిని వెనక్కి తీసుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం సంవత్సరాలుగా ఆలస్యం చేస్తోంది. ఇప్పుడు పాత పట్టాదారులను ముందు ఉంచి ఆ ప్రాంతంలోని కీలక ప్రజాప్రతినిధి రక్షిత అటవీ భూమినే ఆక్రమించేందుకు సిద్ధమయ్యారు. ఇదంతా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతోంది. మిమ్మల్ని బదిలీ చేయించి నా పంతం నెగ్గించుకుంటానని సదరు ప్రజా ప్రతినిధి బెదిరిస్తున్నారు.

**శుభ్రం చేసేందుకు వెళ్లగా అడ్డగింత**

శ్రీకాళహస్తి మండలం ఇలగనూరు పరిధిలో 608 ఎకరాల రక్షిత అటవీ భూమి ఉంది. ఇందులో సింహభాగం ఎర్రచందనం చెట్లే ఉన్నాయి. భారతమాల పరియోజనలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మదనపల్లె - తిరుపతి జాతీయ రహదారిని నిర్మిస్తున్నారు. దీనికోసం భాకరాపేట ఘాట్ వద్ద 112.975 ఎకరాల అటవీ భూమిని తీసుకోవాల్సి వచ్చింది. ప్రత్యామ్నాయంగా శ్రీకాళహస్తి మండలం సింహాచలకండ్రిగలో 125 ఎకరాలు, ఏర్పేడు మండలం చింతలపాళ్యంలో 100.95 ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. ఇందుకోసం గుత్తేదారు సంస్థ డబ్బులు జమ చేసింది.సింహాచలకండ్రిగలోని భూమిలో కంప చెట్లను శుభ్రం చేసేందుకు గత నెలలో అటవీశాఖ సిబ్బంది వెళ్లినప్పుడు కీలక ప్రజాప్రతినిధి ఆదేశాలతో ఆయన అనుచరుడు స్థానికులను రెచ్చగొట్టి తమకు 2008లో పట్టాలు ఇచ్చారని అడ్డుకున్నారు. ఆగస్టు నాటికి భూమిని చదును చేసి సెప్టెంబరు నాటికి మొక్కలు నాటాలన్నదే అటవీశాఖ అధికారుల ప్రణాళిక. అక్టోబరు - డిసెంబరులో ఇక్కడ వర్షాలు కురుస్తాయి. కాబట్టి చెట్లు బాగా పెరుగుతాయి. కానీ ఈ పనులకు ప్రజాప్రతినిధి అడ్డు పడుతున్నారు.వైఎస్సార్సీపీ హయాంలో లేఖ రాసినా స్పందించక: అటవీశాఖ భూమిలో రెవెన్యూ అధికారులు పట్టా ఇవ్వగా, అటవీశాఖ అధికారులు అభ్యంతరం తెలిపారు. దీని కారణంగా పట్టాదారులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. 2011, 2014లో కోర్టు వారికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. దీంతో రెవెన్యూ అధికారులు కొన్ని పట్టాలు రద్దు చేసినా భూమిని వెనక్కి తీసుకోలేదు. వైఎస్సార్సీపీ హయాంలో 2022లో అటవీశాఖ అధికారులు. దీనిపై శ్రీకాళహస్తి తహసీల్దారుకు లేఖ రాసినా, అప్పటి ప్రజా ప్రతినిధి ఒత్తిడి కారణంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికీ పరిస్థితి అలాగే ఉంది. ఖాళీగా ఉన్న 125 ఎకరాల భూమిపై కీలక నాయకుడు కన్ను పడటమే ఇందుకు కారణం. అందులో మొక్కలను నాటకపోతే తిరుపతిని రాయలసీమ, కర్ణాటకతో అనుసంధానించే మదనపల్లె-తిరుపతి జాతీయ రహదారి విస్తరణకు బ్రేకులు పడతాయి.

**నాకేం చెప్పొద్దు - భూమిని వదిలేయండి**

సింహాచలకండ్రిగ ప్రాంతంలోని భూమి జోలికి రావద్దని కీలక ప్రజా ప్రతినిధి అటవీ శాఖ అధికారులకు అల్టిమేటం జారీ చేశారు. వారి ఉద్యోగాలకు ముప్పు వాటిల్లుతుందని మొక్కల పెంపకానికి, అడ్డు తగిలితే విషయం కేంద్రం వరకు వెళ్తుందని చెబుతున్నా ఆయన పట్టించుకోవడం లేదు. 'మీరు నాకేం చెప్పొద్దు భూమిని వదిలేయండి' అంటూ హుకుం జారీ చేశారు. ఆయన అనుచరుడు 'సార్‌ను కలవండి. మీరు శ్రీకాళహస్తిలో తిరగాలనుకుంటున్నారా? లేదా?' అంటూ వారిని హెచ్చరిస్తున్నారు.



# సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతి

**టీ మీడియా, ఆగస్టు 18, పెబ్బేరు:**

ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తెలుగుదేశం గౌడ జాతి ముద్దుబిడ్డ బహుజన చక్రవర్తివిప్లవ వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ఘనంగా జయంతి జరుపుకోవడం జరిగింది బడుగు బలహీన వర్గాల నాయకులు గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ పాపన్న ను జయంతి ఉత్సవాలను వారం రోజులపాటు కొనసాగించడం సంతోషకరమైన విషయం ప్రభుత్వం పరంగా రవీంద్రభారతిలో జరపడం సంతోషకరమైన విషయం కుల సంఘాలు ప్రభుత్వానికి ముఖ్యంగాతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు అన్ని కులాలకు మతాలకు బడుగు బలహీన వర్గాలకు పోరాటం చేసిన విప్లవ వీరుడు బహుజన చక్రవర్తిసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది పాపన్న పట్ల నిబద్ధత చాటుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు వివిధ కుల సంఘాలు బలహీనవర్గాల పలువురు నాయకులు మాట్లాడుతూ జిల్లా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ రామన్ గౌడు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ పలు పలుకుల వృత్తులపై పోరాటాలు చేసి బలుగు బడగిన వర్గాలకు విప్లవాలు చేసి చేసిన మహనీయుడు బీసీ ఎస్టీ ఎస్సీ సకల జాతుల గురించి పోరాడి ఉద్యమం చేసిన మహనీయుడుఅని కొనియాడారు నేతలు పాల్గొనడం జరిగింది

# సినీ నటుడు కోట శ్రీనివాసరావు సతీమణి మృతి

**టి మీడియా, ఆగస్టు 18,హైదరాబాద్:**



దివంగత నటుడు కోట శ్రీనివాసరావు ఇటీవల కన్నుమూసిన విషయం పాఠకులకు తెలిసిందే.గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడిన ఆయన.. జులై 13న తుదిశ్వాస విడిచారు. అయితే ఆయన మరణించిన నెలన్నర రోజుల వ్యవధిలోనే కోట ఫ్యామిలీలో మరో విషాదం చోటు చేసుకుంది. కోట సతీమణి రుక్మిణి సోమ వారం తెల్లవారుజామున కన్నుమూశారు.హైదరాబాద్ లోని ఆమె నివాసంలో కన్నుమూశారు. ఆమె కొంతకాలంగా అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితి విషమిం చడంతో తుదిశ్వాస విడిచారు. కోట శ్రీనివాసరావు మరణించిన కొన్ని రోజులకే ఆయన భార్య కూడా మృతి చెందడంతో ఫ్యామిలీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.కోట శ్రీనివాసరావు, రుక్మిణి దంపతులకు ముగ్గురు పిల్లలు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. కోట కొడుకు ఆంజనేయ ప్రసాద్ 2010లో హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. 'సిద్ధం', 'గాయం 2' వంటి చిత్రాల్లో ప్రసాద్ నటించారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో కోట దంపతులు బాగా కుంగిపోయారు

# శ్రావణమాసం చివరి సోమవారం

- **వేములవాడలో భక్తుల రద్దీ**



**టి మీడియా, ఆగస్టు 18,వేములవాడ:**

రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రం వేములవాడలో భక్తుల రద్దీ నెలకొన్నది. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో భారీగా భక్తులు బారులుతీరారు. ఈ నేపథ్యంలో గర్భాలయంలో ఆర్జిత అన్న పూజల సేవలను అధికారులు రద్దుచేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వేచిఉండటంతో స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతున్నది. తెల్లవారుజామునే రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.కాగా, గత నెల 25న వేములవాడలో శ్రావణమాస మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. నాలుగు సోమవారాల్లో ప్రతీవారం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం వేళ లింగార్చన కార్యక్రమం జరిపారు. అలాగే ఐదు శుక్రవారాలు మహాలక్ష్మి అమ్మవారికి, శ్రీ రాజరాజేశ్వరి దేవికి షోడశోపచార పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 9న రాఖీ పౌర్ణమి సందర్భంగా రుగ్వేద, యజుర్వేద ఉపాకర్మ కార్యక్రమాలు నిర్వహించారు.

# వాల్మీకి నూతన కమిటీ ఎన్నిక

**టీ మీడియా, చిన్నంబావి:**



చిన్నంబావి మండలంలోని చెల్లెపాడు, వెంకటం పల్లి, గ్రామాలలో వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఉమేష్ నాయుడు, ఆధ్వర్యంలో వాల్మీకి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వాల్మీకి సంఘం తాలూకా అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయుడు, హాజరై ఈ సమావేశంలో వాల్మీకి జాతి బలోపేతానికి, ఎస్టీ జాబితా, అంశాల పై చర్చించారు. అనంతరం గ్రామ నూతన వాల్మీకి కమిటీలను ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా గోరంట్ల బిచ్చన్న నాయుడు, ను ప్రధాన కార్యదర్శిగా శేష రాముడు, లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వాల్మీకి సంఘం నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# సర్వాయ్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**టీ మీడియా, చిన్నంబావి:**



చిన్నంబావి మండలం లోని అమ్మాయి పల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ గౌడ్, పార్థసారథి గౌడ్, విష్ణు గౌడ్, ప్రభు గౌడ్, బాబు గౌడ్, దామోదర్ గౌడ్ పబ్బు నరసింహ గౌడ్, రాకేష్ గౌడ్, వెంకటస్వామి గౌడ్, వీరస్వామి గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో వ్యాపారం

**ఇసుక అక్రమ రవాణా**

**టి మీడియా, ఆగస్టు 18 కామారెడ్డి :**

జిల్లా బిచ్కుంద మండలం మంజీర నది తీరం నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరిట అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరును, నిందితులను పట్టుకున్నట్లుగా పోలీసులు ఈ నెల 12న తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక వ్యాపారం ఫుల్?గా సాగుతోంది. వాగులు, వంకలు, నదుల నుంచి ఇసుకను ఇష్టారాజ్యంగా తోడేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతీ ఇంటికి 10 ట్రాక్టర్ల ఇసుక ఇవ్వాలని సర్కారు ఉత్తర్వులు ఇచ్చింది. వాహనాల రవాణా ఖర్చులను మాత్రం లబ్ధిదారులే భరించుకోవాలని సూచించింది. కొంతమంది నాయకులు ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుకను తోడేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతులు లేకున్నప్పటికీ సమీపంలోని వాగులు, నదుల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ విక్రయిస్తున్నారు. దీంతో అసలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



**నిఘా కళ్లు కప్పి**

అధికారుల నిఘాను తప్పించుకొని ఇసుక రవాణాను యథేచ్ఛగా సాగిస్తున్నారు. ఇప్పటికే పలు వాగుల్లోని ఇసుకను తోడేశారు. బిచ్కుంద, బీర్కూర్ మండలాల్లోని రీచ్‌ల నుంచి కూడా లబ్ధిదారులు ఇసుకను తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. దీనినే కొంతమంది అక్రమార్కులు వరంగా చేసుకుంటున్నారు. అనుమతులు ఉన్నా లేకున్నా దర్జాగా ఇసుకను రవాణా చేస్తున్నారు. పోలీసులు, రెవెన్యూశాఖ అధికారులు పలు చోట్ల ఇసుక ట్రాక్టర్లను జప్తు (సీజ్?) చేసినప్పటికీ అక్రమార్కుల తీరు మారడం లేదు.

**ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ రవాణా**

పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లకు గనులశాఖ అధికారులు జరిమానా (ఫైన్?) విధిస్తున్నారు. జరిమానా చెల్లించి ట్రాక్టర్లను విడిపించుకుని మళ్లీ అదే రీతిలో ఇసుక దందాను చేస్తున్నారు. ఇసుక రవాణాకు సంబంధించి స్థానిక మండల తహసీల్దార్లు అనుమతి జారీ చేయాల్సి ఉంటుంది. తహసీల్దార్ల నుంచి కొంతమంది 5 ట్రాక్టర్ ట్రిప్పుల అనుమతి తీసుకుని అవే అనుమతి పత్రాలపై పది ట్రాక్టర్ల ఇసుకను రవాణా చేస్తున్నారు. లబ్ధిదారుల ఇంటి వద్ద సగం ఇసుకను పోసి మిగతా సగాన్ని ఇతరులకు అమ్ముకుంటున్నారు. అధికారులకు చిక్కకుండా ఇసుకను తరలించే ట్రాక్టర్లకు నంబర్‌ప్లేట్లు తొలగిస్తున్నారు.

**లబ్ధిదారులకు అధిక ధరలకు**

లబ్ధిదారుల పేరిట, రాత్రి పూట దొంగచాటుగా తీసుకువచ్చిన ఇసుకను అక్రమార్కులు ధరలు పెంచి మళ్లీ లబ్ధిదారులకే విక్రయిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ.3500 వరకు అమ్ముతున్నారు. వర్షాకాలం కావడం వల్ల స్థానిక వనరుల్లోకి నీరు రావడంతో బిచ్కుంద, బీర్కూర్ మండలాల్లోంచే ఎక్కువగా ఇసుకను తోడుతున్నారు. పలుచోట్ల పోలీసులు నిఘా పెడుతున్నా ఇసుక అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. దీనిపై అధికారులు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. అక్రమార్కులు ఓ వైపు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ మరోవైపు ప్రజలకు కూడా అధిక ధరలకు ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి ఘటన పలు మహబూబ్?నగర్? జిల్లాలో కూడా జరిగింది. కొద్ది రోజులుగా మహబూబ్?నగర్ జిల్లాలోని ధన్వాడ మండలం గోటూర్? గ్రామ శివారులో కోయిల్ సాగర్? వాగు దీనికి వేదిక అవుతోంది.

## పాఠశాలలకు బాంబు బెదిరింపులు..

- పోలీసులు అలర్ట్

**టి మీడియా, ఆగస్టు 18,ఢిల్లీ :**





దేశ రాజధాని ఢిల్లీ లో బాంబు బెదిరింపులు మరోసారి కలకలం రేపాయి. సోమవారం ఉదయం నగరంలోని పలు విద్యాసంస్థలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ద్వారకా ప్రాంతంలోని రెండు పాఠశాలలు, ఓ కళాశాలకు ఉదయం బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈమెయిల్ ద్వారా ఆయా విద్యాసంస్థలకు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. సోమవారం ఉదయం 7:24 గంటల సమయంలో బాంబు బెదిరింపులకు సంబంధించిన సమాచారం తమకు అందినట్లు ఢిల్లీ ఫైర్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. సమాచారం రాగానే ఢిల్లీ పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఆయా విద్యాసంస్థల వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలలు, కళాశాల ప్రాంగణంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.కాగా, గత నెల ఢిల్లీ, బెంగళూరు నగరాల్లోని పలు పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. జులై 18న బెంగళూరులోని 40 స్కూల్స్, ఢిల్లీలోని 45 ప్రైవేట్ పాఠశాలలకు బెదిరింపులు వచ్చాయి. రంగంలోకి దిగిన పోలీసులు అవన్నీ బూటకపు బెదిరింపులుగా తేల్చారు. ఇలా వరుస బెదిరింపులతో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

## పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

(మొదటిపేజీ తరువాయి...)

2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు.

ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలుతెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల (%బూ+ం%) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు.రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్ల వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ... మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం మరియు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మొవ్వ విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల ఆదరణ పథకం విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు

(మొదటిపేజీ తరువాయి...)

కచ్చితంగా రద్దు చేయాలని తృణమూల్? కాంగ్రెస్ (టీఎంసీ) నాయకురాలు మహువా మొయిత్రా అన్నారు.లోక్?సభ ఎన్నికల కోసం ఉపయోగించిన ఓటరు జాబితా మోసపూరితమైనది అయితే, అప్పుడు కచ్చితంగా ప్రస్తుత, మునుపటి ఎన్నికల కమిషనర్లపై విచారణ జరపాలి. ప్రస్తుత లోక్?సభను వెంటనే రద్దు చేయాలి." మహువా మొయిత్రా, టీఎంసీ నాయకురాలు


**కొత్త బీజేపీ ప్రతినిధి దొరికారు**

ప్రధాన ఎన్నికల కమిషనర్? జ్ఞానేశ్ కుమార్?పై రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్?జేడీ) నేత మనోజ్ ఝా తీవ్ర విమర్శలు చేశారు. "నిన్న మేము సీఈసీ కోసం వెతుకున్నప్పుడు, మాకు కొత్త బీజేపీ ప్రతినిధి దొరికారు" అని అన్నారు. శివసేన (యూబీటీ)కి చెందిన అరవింద్ సావంత్ కూడా 'సీఈసీ బీజేపీ ప్రతినిధిలా ప్రవర్తించారని' ఆరోపించారు.

**నిరాధార ఆరోపణలు!** ఆదివారం దిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్?, ప్రతిపక్షాల ఆరోపణలను కొట్టిపారేశారు. బిహార్?లో ఓటర్ల జాబితాలోని లోపాలను తొలగించడమే లక్ష్యంగా ఎస్?ఐఆర్ చేపట్టామని స్పష్టం చేశారు. కానీ కొన్ని పార్టీలు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని విపక్షాలపై మండిపడ్డారు. కొందరు ఈసీ భుజంపై నుంచి కాల్పులు జరపడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని అన్నారు. విపక్షాలు చేస్తున్న డబుల్ ఓటింగ్?, ఓట్ల చోరీ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని పేర్కొన్నారు.

## పన్నెండేళ్ల బాలిక హత్య

**టి మీడియా, ఆగస్టు 18,కూకట్‌పల్లి :**



ఘోరం జరిగింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో చిన్నారిని చంపేసి పరారయ్యారు.కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు.లిపోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు.కాగా, చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## భారీ లాభాలతో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు

(మొదటిపేజీ తరువాయి...)

ప్రకటన స్టాక్‌మార్కెట్లకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. మన దేశ రేటింగ్‌ను బీబీబీ- నుంచి బీబీబీకి ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ సవరించడం కూడా సానుకూలంగా మారింది.మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య జరిగిన చర్చల సారాంశం వెల్లడి కాకున్నా, సానుకూలంగా ముగిశాయని ఇప్పటికే రెండు దేశాలు ప్రకటించాయి. ఆ చర్చల వల్ల రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌కు అమెరికా సుంకాల విషయంలో ఊరట లభించవచ్చేమోనన్న అభిప్రాయం అందరిలో వ్యక్తమవుతోంది. ఇది క్షూడా ఇప్పుడు స్టాక్ మార్కెట్లకు కలిసి వచ్చింది.అయితే మోదీ జీఎస్టీ రేట్ తగ్గింపు ప్రకటన ముఖ్యంగా వినియోగరంగంలో విశ్వాసాన్ని పెంచిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. "మార్కెట్లు మరింత లాభాల్లోకి వెళ్లే అవకాశం ఉంది. దీపావళి నాటికి జీఎస్టీలో ప్రధాన సంస్కరణలపై ప్రధానమంత్రి ప్రకటన పెద్ద సానుకూలత. భారత్ సావరిన్ క్రెడిట్ రేటింగ్‌ను %హాూ% అప్‌గ్రేడ్ చేయడం మరో పెద్ద సానుకూలత" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ తెలిపారు.చాలా వస్తువులు 5 శాతం, 18 శాతం పన్ను శ్లాబుల్లో ఉంటాయని అంచనా. ప్రస్తుతం 28 శాతం పన్ను శ్లాబ్?లో ఉన్న ఆటోలు, సిమెంట్ వంటివి ఎక్కువ ప్రయోజనం పొందుతాయని భావిస్తున్నాం. టీవీఎస్? మోటార్స్, హీరో, మారుతి కంపెనీలు సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. జీఎస్టీ సవరణ వల్ల బీమా కంపెనీలు కూడా ప్రయోజనం పొందుతాయని భావిస్తున్నాం" అని విజయ్ కుమార్ తెలిపారు.

## తడిసి ముద్దైన తెలంగాణ..

**రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు**

**టి మీడియా, ఆగస్టు 18, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రం అంతటా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అనేక జిల్లాల్లో రోడ్లు జలమయమై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.వాగులు, వంకలు పొంగిపొర్లుతూ ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిశాయి. గౌరారంలో 23.5 సెం.మీ, ఇస్లాంపూర్‌లో 17.8 సెం.మీ వర్షపాతం నమోదైంది. కౌడిపల్లి, చిన్నశంకరంపేట, దామరంచ, మాసాయిపేటల్లో కూడా 15-17 సెం.మీ వరకు వర్షాలు కురిశాయి. సిద్దిపేట జిల్లాలోనూ భారీ వర్షాలు కురవడంతో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. అత్యవసర పరిస్థితుల కోసం కంట్రోల్ రూమ్ నంబర్లు ఏర్పాటు చేశారు.మరోవైపు, సంగారెడ్డి జిల్లాలో కంగ్టి 16.6 సెం.మీ వర్షం కురిసింది. కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గంలో కుండపోత వాన కురిసి పిట్లం, హసన్‌పల్లె, ముగ్ధంపూర్, నస్రుల్లాబాద్ ప్రాంతాల్లో 15 సెం.మీ వర్షపాతం నమోదైంది. పొంగిపొర్లుతున్న వాగులు రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్ట్ వరదతో నిండిపోవడంతో అధికారులు ఏడు గేట్లు ఎత్తి, 58,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. అలాగే, మహబూబ్‌నగర్‌లోని జూరాల ప్రాజెక్ట్ వరద నీటితో నిండిపోవడంతో 17 గేట్లు ఎత్తి 1.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 8.95 టీఎంసీల నీరు నిల్వగా ఉంది. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో నీటి మట్టం 1088 అడుగుల వద్ద నిలిచింది. ఇన్‌ఫ్లో 1.48 లక్షల క్యూసెక్కులు చేరుతున్నాయి.అలాగే ఖమ్మం జిల్లాలోకురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెంలో వర్షపు నీరు ఓపెన్‌కాస్ట్ గనుల్లోకి చేరడంతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. మణుగూరు, ఇల్లందు, సత్తుపల్లి ప్రాంతాల్లో ఉత్పత్తి ఆగిపోయింది. ఇంకా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాల ప్రభావం తీవ్రంగా కనిపించింది. ఆదిలాబాద్‌లో 11,200 ఎకరాల్లో, మంచిర్యాలలో 6,700 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. మంచిర్యాలలో శ్రీరాంపూర్, కళ్యాణి ఖని, ఖైరిగూడ, ఇందారం



ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.ఇది ఇలా ఉండగా నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో మక్తల్, మాగనూర్, ఉట్కూరు మండలాల్లో ఎడతెరిపి లేకుండా మోస్తరు వర్షం కురుస్తోంది. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తూ పలు జిల్లాల్లో వరద పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, అధికారులు కంట్రోల్ రూమ్‌ల ద్వారా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.

## మహారాష్ట్ర, తెలంగాణ మధ్య రాకపోకలు బంద్

**టీ మీడియా, ఆగస్టు 18 ,కుభీర్ :**



మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కుభీర్ మండలంలో చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు నిండి ప్రవహిస్తున్నాయి. దీంతో మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులోని బెల్గాం తండా వద్ద లో లెవెల్ వంతెన కోత గురి కావడంతో దాని పైనుండి వరద నీరు ప్రవహిస్తోంది. ఈ కారణంగా మహారాష్ట్ర, తెలంగాణకు రాకపోకలు నిలిచిపోయాయి. వరదల వల్ల రహదారులు జలమయమయ్యాయి.మండలంలోని బెల్గాం తండా వద్ద గల బ్రిడ్జి పై నుంచి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. నిఘ్వా, గోడపూర్, మార్లగొండ, కుభీర్ నుంచి పార్డి బీ వెళ్లే రహదారిలో ఒర్రెలు, వాగులు నిండిపోయాయి. ఎంపీడీవో సాగర్ రెడ్డి, ఎంపీవో మోహన్ సింగ్, ఎస్సై కృష్ణారెడ్డి, తహసీల్దార్ శివరాజ్, అధికారుల బృందం బెల్గమ్ తండా వద్ద బ్రిడ్జిని సందర్శించి పరిశీలించి సూచికలు ఏర్పాటు చేశారు. అవతలి పక్క గ్రామాల ప్రజలకు బ్రిడ్జి పైనుంచి ఎవరు వెళ్లొద్దని సమాచారం అందించారు.అన్ని గ్రామాల కార్యదర్శులకు అప్రమత్తంగా ఉండాలంటూ ఎంపీడీవో సాగర్ రెడ్డి ఎంపీవో మోహన్ సింగ్ అలర్ట్ చేశారు. పశువులను మేపేందుకు వెళ్లొద్దని, చేపలు పట్టేందుకు ఎవరు చెరువులు, వాగుల్లోకి వెళ్లవద్దని గ్రామాల్లో దండోరా వేయించాలని సూచించారు. వర్షాలు ఇంకా రెండు మూడు రోజులు కురుస్తున్నాయన్న వాతావరణ శాఖ సమాచారం మేరకు పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. గ్రామాల్లో పాత ఇల్లు కూలిపోయినా, విద్యుత్ ప్రమాదాలు ఏవైనా జరిగిన వెంటనే సమాచారం చేరవేయాలన్నారు.

## సతీష్ యాదవ్‌కు ఘన సన్మానం

**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి ప్రతినిధి :**



వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వనపర్తి గౌడ సంఘ నాయకుల ఆహ్వానం మేరకు సర్దార్ పాపన్న గౌడ్ పటానికి ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ . పాండిచ్చేరిలో సేవా విభాగంలో గౌరవ డాక్టరేట్ పొందిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను మార్కెట్ కమిటీ చైర్మన్, గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టి యాదవ్ ,సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో సతీష్ యాదవ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్, ప్రజా గాయకుడు రాజారాం ప్రకాష్, బహుజన నాయకుడు గంధం నాగరాజు, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మచారి, ఉగ్ల%శీ% తిరుమల్, మధు గౌడ్, ఉపాధ్యాయులు వరప్రసాద్ గౌడ్, ఐక్యవేదిక నాయకులు వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, కొత్తగోళ్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, యువ కాంగ్రెస్ నాయకులు జంగిడి రవి, రాహుల్, గౌడ సంఘ నాయకులు, ఇతర మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఆత్మహత్యాయత్నం

**టీ మీడియా, ఆగస్టు 18, ఓదెల:**



పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బండి సతీష్ అనే వ్యక్తి సోమవారం కలెక్టరేట్లో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు.బండి సతీష్ తండ్రి మధునయ్య కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేటలో ప్రాథమిక పాఠశాలలో గత 45 సంవత్సరాలుగా పార్ట్ టైం స్వీపర్గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 26 స్వాతంత్ర దినోత్సవం రోజున తన తండ్రి విధి నిర్వహణలో విషపురుగు కాటు వేయడంతో అస్వస్థతకు గురై కరీంనగర్ ఆస్పత్రులో చేర్పించామని, ఆరోగ్యం విషమించడంతో, 29 తేదీన వరంగల్ ఎంజీఎం కి తరలించగా, చికిత్స పొందుతూ, అక్కడే మృతి చెందాడని. విధి నిర్వహణలో చనిపోవడంతో, తమ కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల ఆవరణలో మృతదేహంతో, మృతుని బంధువులు ఆందోళన చేపట్టడంతో అధికారులు ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని మాట ఇప్పిచ్చినప్పటికీ ఇంతవరకు నెరవేర్చకపోను, ఆఫీసులో చుట్టూ తెప్పించుకుంటున్నారని, ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నాడు. అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ న్యాయం జరగడం లేదని, ఆందోళన చెంది సోమవారం కలెక్టరేట్లో నిర్వహిస్తున్న, ప్రజావాణిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే స్పందించిన అధికారులు 108 కి ఫోన్ చేసి సతీష్ ని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు

**టీ మీడియా ఆగస్టు 18:ఎండపల్లి :**



గుల్లకోట గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్ధార్ పాపన్న 375 వజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్ధార్ పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్ లు పండ్లు పంచి వేడుకలు ఘనంఘా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ.బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పీడితజనులకోసం,బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి,అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ అని తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని సామాజిక,రాజకీయ సమానత్వం కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమరగొండ సత్యనారాయణ పొన్నం నరేష్ గొల్లపల్లి లచ్చయ్య బట్టు రామస్వామి తాళ్ల మల్లయ్య పొన్నం మల్లయ్య పున్నమి దేవయ్య పొన్నం రవి బట్టు రవి మూల ప్రశాంత్ శ్రీకాంత్ బుర్ర సాయి బాయ్ గారి సాయి తదితరలు పాల్గొన్నారు.

## వీడని వానలు

(మొదటిపేజీ తరువాయి...)

జలమయమయ్యాయి. మంచిర్యాలలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జోరువానలకు సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.

**సురక్షిత ప్రాంతాలకు తరలింపు**

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయిలో వర్షాలు దంచికొట్టాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షం కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. భూపాలపల్లి సింగరేణి డివిజన్ లోని కాకతీయ ఖని-2, 3 ఉపరితల గనుల్లో ఒక షిఫ్టు నడిచే పరిస్థితి లేక బొగ్గును తరలించే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో బొగత ఉధృతంగా ప్రవహిస్తోంది. ఏటూరునాగారం-కమలాపూరం మధ్య జీడివాగు ఉధృతి పెరిగింది. పలు చోట్ల ఇళ్లలోకి భారీగా నీరు చేరడంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాలకు తాడ్వాయిలో మహిళ మృతి చెందింది. వరద బాధిత ప్రాంతాలతో పాటు మేడారంలో జంపన్నవాగు, రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి వరద ఉధృతిని మంత్రి సీతక్క పరిశీలించారు. భారీవర్షాలు కురుస్తున్నందున ప్రజలు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీతక్క సూచించారు.

**రాకపోకలకు అంతరాయం**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షంపడింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో జోరుగా కురుస్తున్న వర్షాలతో పలుచోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భీంపూర్, సిరికొండ, ఇంద్రవెల్లి, ఉట్నూర్, తలమడుగు వాగులు పొంగిపొర్లటంతో రాకపోకలు నిలిచిపోయాయి. కాలనీవాసులు బయటకు వెళ్లలేక, ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు రాళ్లవాగు పొంగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జోరు వానకి వేలాది ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. మంచిర్యాల, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

**నదిలో చిక్కుకున్న గొర్రెలు, గొర్రెల కాపరులు**

రెండురోజులుగా కురుస్తున్న వర్షానికి కామారెడ్డి జిల్లాలోని బీర్కూర్ పోచారం కాలనీలో వరదనీరు ఇళ్లలోకి చేరింది. నిజామాబాద్ జిల్లా బొప్ప పూర్ గుండ్లవాగు ఉగ్రరూపం దాల్చడంతో రుద్రూర్ నుంచి బొప్పాపూర్ గ్రామానికి రాకపోకలు నిలిచాయి. ఎగువ నుంచి పోటెత్తుతున్న భారీ వరదలకు కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం చెట్లూరు సమీపంలో మంజీరా నది ఉధృతంగా ప్రహహిస్తోంది. నది అవతల మేతకు వెళ్లిన సుమారు 500 గొర్రెలు, నలుగురు గొర్రెల కాపర్లు ప్రవాహంలో చిక్కుకోగా పడవల సాయంతో నదిలో చిక్కుకున్న గొర్రెలు, గొర్రెల కాపరులను ఎన్డీఆర్?ఎఫ్? సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.గిరి ప్రదక్షిణ మార్గంలో జారిపడిన బండరాళ్లు : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో కురిసిన వర్షానికి బిక్కేరు వాగులో వరద ఉధృతి పెరిగింది. వాగు పొంగిపొర్లుతుండటంతో సమీప గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేశారు. మోత్కూరు ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణ నీట మునగడంతో సెలవులు ప్రకటించారు. బీబీనగర్ మండలం రావి పహాడ్ తండా - నాజీపురం గ్రామాల మధ్య గల చిన్నేరు వాగు లోలెవల్ బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జోరువానకి యాదగిరిగుట్ట కింద గిరి ప్రదక్షిణ మార్గంలో బండరాళ్లు జారిపడ్డాయి.



## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో తీవ్ర విషాదం

- విద్యుదాఘాతానికి గురైన తొమ్మిది మంది
- అక్కడికక్కడే ఐదుగురి మృతి

**టి మీడియా, ఆగస్టు 18 హైదరాబాద్:**

రామంతాపూర్‌లోని గోకులేనగర్‌లో ఆదివారం అర్ధరాత్రి తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. కృష్ణాష్టమి నేపథ్యంలో ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేసిన యువకులు, రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథాన్ని లాగుతున్న తొమ్మిది మందికి షాక్ కొట్టడంతో వారంతా ఒక్కసారిగా విసిరేసినట్లు దూరంగా పడిపోయారు.ఊహించని ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని, ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారిలో కృష్ణయాదవ్, సురేశ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డి ఉన్నట్లు గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం.